

సిద్దిపేట సంతోషిమాత ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత



సిద్దిపేట కోమటి చెరువు మినీ ట్యాంక్ బండ్‌పై మంత్రి హరీశ్‌రావుతో సెల్ఫీ తీసుకుంటున్న ప్రజలు



మెదక్ జిల్లా కోదండా రామాలయంలో బతుకమ్మ సంబురాలు





బతుకమ్మ సంబురాల్లో యువతులు







# పూలసింగిడి

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

సంగారెడ్డిలో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు, చిన్నారులు, యువతులు



మెదక్ మల్లం చెరువు వద్ద బతుక్మ ఆడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



పటాన్‌చెరు : బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు

- పల్లె, పట్టణాల్లో సద్దుల బతుకమ్మ సందడి
- ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసిన బతుకమ్మ సంబురాలు
- పల్లెల్లో మారుమోగిన రామక్క పాట
- భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- విద్యుత్ కాంతులతో జిగేలుమన్న చెరువుకట్టలు

సిద్దిపేట, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ మెదక్/సంగారెడ్డి : తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతీక, తెలంగాణలో అతి పెద్ద పండుగ బతుకమ్మ. ఇది ఆడపడుచుల పండుగ. ఎంగిలిపూలతో ప్రారంభమైన బతుకమ్మ తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ ఆదివారం ముగిసింది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా సద్దుల బతుకమ్మ సంబురం అంబరాన్నంటింది. అడవికి, మార్కెట్లకు వెళ్లి వివిధ రకాల పూలను తీసుకొచ్చి ఇంటి ల్లిపాది బతుకమ్మలను పేర్చారు. పేర్చిన బతుకమ్మలను గ్రామ, పట్టణ చావిడిలు చెరువుగట్ల వద్ద సాయంత్రం పెట్టి ఆడారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి, మెడ లో నగలతో ముస్తాబై పూలతో పేర్చిన బతుకమ్మను గాజుల గలగల వాయిద్యాలుగా మలిచి పల్లవికి శృతి కలుపుతూ లయబద్ధంగా అడుగులు వేస్తూ... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ తీరొక్క పాటలు పాడుతూ ఆడారు. జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు మండల కేంద్రాలు, వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఘనంగా ముగిసింది. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల తదితర పట్టణ ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. సిద్దిపేటలో మినీ ట్యాంకు బండ్‌గా మారిన కోమటి చెరువు ప్రాంగణమంతా పూల వనంతో మురిసింది. జిల్లా ప్రజలంతా సంతోషంగా పండుగ జరుపుకొన్నారు. చెరువు కట్టల వద్ద ప్రభుత్వం లైటింగ్ ఏర్పాటు చేసింది. బతుకమ్మలు నిమజ్జనం చేసే చెరువులకు ప్రత్యేకంగా బతుకమ్మ మెట్లను రంగులతో అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చెరువు కట్టలు విద్యుత్ దీపాల కాంతులతో వెలిగి పోయాయి. ఇలా అన్ని చెరువు కట్టలు విద్యుత్ వెలుగులతో జిగేలుమన్నాయి. ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### హాజరైన ప్రముఖులు

సిద్దిపేటలో ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు శ్రీనిత దంపతులు, చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లో జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, హుస్నాబాద్‌లో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, దుబ్బాకలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి బతుకమ్మ వేడుకలకు హాజరయ్యారు.





మెదక్ మల్లం చెరువు వద్ద సద్దులు తింటున్న మహిళలు



మెదక్ మల్లం చెరువులో బతుకమ్మల నిమజ్జనం



సిద్దిపేట కోమటి చెరువు కట్టపై బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిద్దిపేట కోమటి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు



మెదక్‌లో వాయినం ఇచ్చుకుంటున్న మహిళలు



బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న చింతా ప్రభాకర్, ఎర్రోళ్ల శ్రీనివాస్,మామిళ్ల రాజేందర్



బతుకమ్మ పేరుస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





మెదక్ జిల్లా కేంద్రంలోని వాసవికాలనీలో..



సంగారెడ్డిలో కోలాటం ఆడుతున్న చిన్నారులు

### మారుమోగిన రామక్క పాట..

సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ సింగర్ లక్ష్మమ్మ పాడిన రామక్క పాట గ్రామాల్లో మారుమోగింది. సద్దుల బతుకమ్మలో 'గులాబీల జెండలమ్మ.. గులాబీల జెండలమ్మ... గులాబీల జెండలే రామక్క.... గుర్తుల గుర్తుంచుకో రామక్క' అంటూ పాడిన పాటతో సద్దుల బతుకమ్మను ఆడిపాడారు. సద్దుల బతుకమ్మ నిమజ్జనం అనంతరం మహిళలు గ్రామ చావిడి వద్ద డీజేలు పెట్టుకొని రామక్క పాటపై కోలాటం ఆడారు.



సంగారెడ్డి : బతుకమ్మ నిమజ్జనం చేస్తున్న మహిళలు



సంగారెడ్డి : వాయినం ఇస్తున్న మహిళా



నారాయఖేడ్‌లోని బతుకమ్మ కుంట బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే సతీమణి జయశ్రీరెడ్డి, కూతురు శ్రేయారెడ్డి



సంగారెడ్డిలోని బతుకమ్మ సంబురాల్లో సెల్ఫీ దిగుతూ..